# 9

# “ప్రభువు ఎరుగును”

## (1:17-20)

“దేవుని వాక్యము నిమిత్తమును యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును” (1:9బి) యోహాను పత్మాసు ద్వీపంలో ఉన్నాడు. నేను అతని స్థలములో ఉన్నట్టయితే, నేను విసుగుచెందియుండేవాడనే ఎందుకంటె నేను యికను సువార్త ప్రకటించేవాడను కాకపోయి ఉందును, కలతచెందినవాడనై యుండేవాడనే ఎందుకంటే నేను నాతోటి సహోదరులతో ఉండలేకపోయినందుకు, కలత చెందియుండేవాడనే ఎందుకంటె, వారి శ్రమలలో వారిని నేను ఆదరించలేకపోయినందుకు. అప్పుడు, ఒక ప్రభువు దినాన, అతడు ఒక సందేశం విన్నాడు: అందలి సారాంశం – “నీవు నీ జనులతో ఉండలేవు, అయితే నీవు వారికి ఒక సందేశం పంపగలవు; ఆ వర్తమానం నేను నీకు యిచ్చేదే.”[1] తనతో మాటలాడుచున్న స్వరమును చూడ వెనుకకు తిరిగినప్పుడు, “మనుష్య కుమారుని పోలిన ఒకని” అతడు చూచాడు: అరవై సంవత్సరాలకు ముందు తనకు స్నేహితుడుగాను, సహచరుడుగాను ఉండిన నజరేయుడైన యేసు, అయితే యిప్పుడు ఆయన తన మహిమలో కన్పించారు!

మన గత పాఠంలో, యేసును గూర్చిన యోహాను దర్శనాన్ని మనం చదువ నారంభించాం. అనేక దర్శనాలలో తొలి దర్శనం అతనికి యివ్వబడింది. యేసు శక్తివంతుడై యున్న సత్యాన్ని ఆ దర్శనం తెలిపిందని మనం అనుకున్నాం. మనం దాన్ని విస్తరింపజేసి, “ఎరుగుటకును, ఎరిగినదానిని ఆధారం చేసికొని కార్యము జరిగించుటకును శక్తిమంతుడై యున్నట్టు” చెప్పుకున్నాం. ఈ పాఠంలో, ఎరుగుటకు క్రీస్తువారికి శక్తి ఉందనే భావనను నిర్మాణం చేద్దాం.

బైబిలంతటిలో, దేవుడు ఎరిగినవాడైయున్నట్టు చిత్రించబడ్డాడు. “నేనతని ఎరుగుదును” అని అబ్రాహామును గూర్చి దేవుడు తెలిపాడు (ఆది. 18:19; KJV). “తనయందు నమ్మిక ఉంచువారిని ఆయన ఎరుగును” అని ప్రవక్తయైన నహూము అన్నాడు (నహూము 1:7బి). “నేను గొఱ్ఱెల మంచి కాపరిని … నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును” (యోహాను 10:14). పౌలు గలతీయులకు యిలా తెలిపాడు, “… మీరు దేవునిని ఎరిగినవారును, మరి విశేషముగా దేవునిచేత ఎరుగబడినవారునై యున్నారు” (గలతీ. 4:9ఎ). అతడు తిమోతికి వ్రాసినప్పుడు, “ప్రభువు తనవారిని ఎరుగును” అని అన్నాడు (2 తిమోతి 2:19బి). ఈ లేఖన భాగంనుండి “ప్రభువు ఎరుగును” అనే ఈ శీర్షిక తీయబడింది.

“ఎరుగును” అని తర్జుమా చేయబడిన మాటకు వాస్తవాలు తెలిసిన అనేదానికంటె ఎక్కువైన భావముంది. “ఎరిగిన వ్యక్తికిని ఎరుగబడిన కర్మకును మధ్య ప్రత్యక్షత (లేక

బయల్పాటు) ఉన్నట్టు తరచుగా సూచిస్తుంది"; "ఎరుగబడినది ఎరిగినవానికి విలువైనది గాను లేక ప్రాముఖ్యమైనది గాను ఉంటుంది."[2] 1వ అధ్యాయంలోని చివరి వచనాలను మనం చదివేటప్పుడు, ప్రతి వచనంలోనుండి యేసుకును ఆయన శిష్యులకును మధ్యగల సంబంధం ప్రకాశిస్తుంది.

## మనం భయపడినప్పుడు ప్రభువు ఎరుగును (1:17)

యేసును తన మహిమలో యోహాను చూచినప్పుడు, "చచ్చినవానివలె ఆయన పాదములయొద్ద" అతడు పడ్డాడు (17ఎ వ.). భయంచేత అతడు శక్తిహీనుడయ్యాడు. "భయపడకుము" అని ప్రభువు అతనికి తెలిపాడు (17సి వ.). "భయపడుతునే ఉండకు"[3] అని యేసు మాటలను తర్జుమా చేయవచ్చు.

భయపడవద్దని ప్రభువు తెలిపినప్పుడు – యేసుతోను మరో యిద్దరితోను ఎత్తయిన కొండమీదికి వెళ్లిన జ్ఞాపకాలు యోహానులో  రగిలాయా? ఆ సందర్భంలో, మోషే, ఏలియాల మధ్య యేసు రూపాంతరం పొందాడు. ప్రకాశమానమైన మేఘము వారిని కమ్ముకుంది. "ఈయన నా ప్రియకుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నాను, ఈయన మాట వినుడి" అను శబ్దము మేఘంలోనుండి కలిగింది (మత్తయి 17:5). యోహాను, మరియు యితరులు "బోర్లబడి మిక్కిలి భయపడగా" (6 వ.). ఆ సమయంలో, "యేసు వారిని ముట్టి – లెండి, భయపడకుడి" అని చెప్పారు (7 వ.).

మనుష్యులకు ప్రభువు తరచుగా ఈ సందేశమిచ్చారు.[4] "భయపడకుము" అని దూత జెకర్యాకు తెలిపాడు (లూకా 1:13). అదే మాటలు మరియతోను (లూకా 1:30), యోసేపుతోను చెప్పారు (మత్తయి 1:20). దేవదూతలు గొర్రెల కాపరులకు కనబడినప్పుడు, వారికి యివ్వవలసిన సందేశంలోని భాగము "భయపడకుడి" అనేది (లూకా 2:10). యాయీరు కుమార్తె చనిపోయినప్పుడు, "భయపడకుడి" అని యేసు వారికి తెలిపారు (మార్కు 5:36). నీటిమీద ఆయన నడిచి వచ్చినప్పుడు, తుఫానుచేత కొట్టబడిన శిష్యులను ఆదరించడానికి ఆయన ఈ మాటలనే పలికారు (మత్తయి 14:27). తన అనుచరులందరికి ప్రభువు యిలా తెలిపారు: "నా స్నేహితులైన మీతో నేను చెప్పునదేమనగా – దేహమును చంపిన తరువాత మరేమియు చేయనేరనివారికి భయపడకుడి" (లూకా 12:4). కొరింథులో ప్రభువు పౌలుకు ప్రత్యక్షమై "నీవు భయపడక మాటలాడుము" (అపొ. 18:9) అని అన్నారు.

భయము అనేది నరులకు సాధారణమైన పరిస్థితియే. "ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది నాకు భీతి పుట్టించినదే నామీదికి వచ్చుచున్నది" అని చెప్పిన యోబుతో అనేకులు పోల్చబడతారు (యోబు 3:25). కొందరు భవిష్యత్తును గూర్చి భయపడతారు. కొందరు ప్రస్తుతాన్ని గూర్చి భయపడతారు. ప్రజలు తన గతాన్ని కనుగొంటారని కొందరు భయపడతారు. వ్యాపారంలో, వివాహంలో, జీవితంలో ఓడిపోయే – అవకాశముందని అనేకులు భయపడతారు. పనిలోను, బడిలోను, యింటను – వచ్చు శోధనలకు భయపడతారు. హింసను గూర్చి సహితము క్రైస్తవులు భయపడతారు.

మనం భయంచేత జయింపబడడం దేవునికి యిష్టంలేదు. భయముతో చచ్చిన ఒక మనిషిని గూర్చి *Time* magazine రిపోర్టు యిచ్చింది.[5] ఎలుగుబంటిని పట్టాలనే సాహస ప్రయాణంలో పలుమార్లు పరాన్నజీవులచే ఒక మనిషి కరవబడ్డాడట. తరువాత అతడు Lyme అనే వ్యాధిని గూర్చి విన్నాడు. అది దుప్పి లేక జింక యొక్క పరాన్నజీవులచే కలిగింపబడుతుందట. వ్యాధిని కలిగించే పరాన్నజీవులచేత అతడు బాధింపబడినట్టును, అది తన భార్యకు సోకినట్టును అతడు ఒకే విధమైన మనో చింతనలో ఉండిపోయాడు. తనకు Lyme వ్యాధిలేదని, అది వచ్చినా మరొకరికి దాన్ని అంటించే అవకాశమే లేదని డాక్టర్లు అభయమిచ్చినా, వారి మాటలను అతడు నమ్మలేదు. చివరిగా, భ్రమలవలన మతి చెడినవాడై అతడు మొదట తన భార్యను చంపి తరువాత తన్నుతాను చంపుకున్నాడు. భయము న్యాయసమ్మతమైన ఆలోచనలను నాశనం చేయగలదు.

"నాకు భయము సంభవించు దినమున నిన్ను ఆశ్రయించుచున్నాను" అని (కీర్తన. 56:3) దావీదు భయమునకు విరుగుడును సూచించాడు. కలతచెందిన మన హృదయాలు దేవునికి ఎరుకైనట్టు మనం తెలిసికోవాలి. యోహాను భయపడినప్పుడు, యేసు ఎరుగును. మనం భయపడినప్పుడు సయితం ఆయన ఎరిగియుంటారు. ఆయన ఎరుగును – ఆయన లక్ష్యపెట్టును.

> నా హృదయం బాధింపబడినప్పుడు యేసు లక్ష్యపెట్టునా
> సంతోషానికి సంగీతానికి బహు లోతులో నిలువగా;
> భారములు ఒత్తిడి చేస్తూ, కలవరములు వేదించినప్పుడు,
> మార్గము ఆయాసం కలిగించి దూరంగా మారినప్పుడు?
> ఓ అవును, ఆయన లక్ష్యపెట్టును, ఆయన లక్ష్యపెట్టునని నేనెరుగుదును,
> ఆయన హృదయము నా దుఃఖముచేత తాకబడుతుంది, ...
> పగళ్లు ఆయాసకరంగాను, రాత్రులు దీర్ఘంగాను నిరుత్సాహమైనప్పుడు
> నా రక్షకుడు లక్ష్యపెట్టునని నేనెరుగుదును.[6]

## మనల నాదరించడమెలాగో ప్రభువుకు తెలుసు (1:17)

భయముచేత మనం స్తంభించిపోయినప్పుడు, అనిశ్చయతతో మనం చేతగాని వారమైనప్పుడు, బాధచేత ఖాళీచేయబడినప్పుడు, యేసు ఎరుగుట మాత్రమే గాక – మనలను ఎలా ఆదరించవలెనో కూడ ఎరిగినవారైయుంటారు. "శోధింపబడువారికిని సహాయము చేయగలవాడై" యున్నారు (హెబ్రీ. 2:18బి).

యోహానును భయపెట్టడానికి యేసు రాలేదు, కాని అతని ప్రోత్సహించడానికే ఆయన వచ్చారు. గనుకనే భయపడవద్దని ఆయన అతనికి తెలిపారు. మాటలు ఆత్మను నెమ్మదిపర్చుతాయి. "ఆదరణయైన మధుర వచనములను" గూర్చి ప్రవక్త తెలిపాడు (జెకర్యా 1:13). ప్రభువైన యేసైతే మాటలతోనే ఆగిపోలేదు. ఆయన తన చేతిని యోహానుపైనుంచారు (17బి వ.),[7] బాధింపబడిన స్నేహితుని భుజము చుట్టు ఒకడు తన అప్యాయపు కరము వేసినట్టు.

ప్రభువు యింకను మనలను నేడు ఆదరించును: తన వాక్యపు వాగ్దానములచేత

ఆయన మనలను ఆదరించును. కీర్తన రచయిత యిలా అన్నాడు, "నీ వాక్యము నన్ను బ్రదికించి యున్నది, నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది" (కీర్తన. 119:50). బలపరచుటతోను ఆదరణ వాక్కులతోను బైబిలు నిండియున్నది.[8] పౌలు యిలా రాశాడు, "ఈ మాటలతో ఒకనినొకడు ఆదరించుకొనుడి" (1 థెస్స. 4:18).

నేడు కూడ, ప్రభువు కేవలం మాటలతోనే ఆపరు. ఆయన తన ప్రజల ద్వారా ఆదరణను ఏర్పాటు చేస్తాడు. "అయినను దీనులను ఆదరించు దేవుడు తీతు రాకవలన మమ్మును ఆదరించెను" (2 కొరింథీ. 7:6). "ఎట్టి శ్రమలలో ఉన్నవారినైనను ఆదరించుటకు శక్తిగలవారమగునట్లు, ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించు చున్నాడు" (2 కొరింథీ. 1:4).

పైగా, ఆయన తన *కరుణా హస్తపు భద్రతవలన* మనలను ఆదరించును. "దేవుని ప్రేమించి ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై ఆయన సమస్తమును సమకూర్చి జరిగించును" (రోమా 8:28).

ఆయన మనలను ఆదరించు విధానములన్నిటిలో, ఆయన ప్రసన్నత మనతో ఉండడం బహు ప్రశస్తమైనదైయుంది. దావీదు యిలా రాశాడు, "గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను; నీవు నాకు తోడైయుందువు; నీ దుడ్డుకఱ్ఱయు నీ దండమును నన్ను ఆదరించును" (కీర్తన. 23:4). "-నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని" దేవుడు వాగ్దానము చేసియున్నాడు (హెబ్రీ. 13:5ఎ).

మెలిండ అనే ఒక నాలుగేండ్ల బాలిక "మూడు చిన్న పందులు" అనే ఒక కట్టు కథను ప్రేమించి ప్రతి రాత్రి ఆ కథను చదివి వినిపించుమని ఆమె తన తండ్రిని నిర్బంధించేది. మాటి మాటికి చదివినందున అతడు విసిగిపోయి ఒక చిన్న టేపు రికార్డుమీద దాన్ని రికార్డు చేశాడు. ఆ రికార్డరు ఎలా పని చేస్తుందో ఆ బిడ్డకు నేర్పించి, "నీవు ప్రతి రాత్రి దాన్ని వినవచ్చు"నని తండ్రి ఆమెకు తెలిపాడు. కొన్ని రాత్రుల తరువాత, తన కుర్చీ ప్రక్కన తన కుమార్తె ప్రియమైన కథ పుస్తకాన్ని ఒక చేత పట్టుకొని నిలిచింది. ఆమె కండ్లలో ఆశగల చూపు కన్పిస్తుంది. "మెలిండా, యిప్పుడు ఎలా టేపురికార్డరును వాడుకోవాలో నీకు తెలిసింది కదూ" అని అన్నాడు. "అవును," కాని "నేను దాని ఒడిలో కూర్చోలేను" అని బదులిచ్చింది. మన తండ్రి మనకు ఆదరణ మాటలను యివ్వడం మాత్రమే కాదు, ఆయన తన ప్రసన్నతను కూడ యిస్తాడు.

## మనం ఏది వినాలో ప్రభువు ఎరుగు (1:17, 18)

"భయపడకుము" అని యేసు యోహానుకు తెలిపిన తరువాత, అపొస్తలుని భయాన్ని పారద్రోలే మాటలను ఆయన అతనికి వినిపించాడు. నీవు ఆ మాటలను చదువక ముందు, నిన్ను నీవు ఈ ప్రశ్నలను అడుగుకో: యేసు పెదవులనుండి యోహాను ఏమి వినాలి? రోమా సైన్యం ఎంత బలీయమైనదో వినాలా? క్రైస్తవులపై హింస తేలిక చేయబడే దానికి బదులు అది ఎంత తీవ్ర రూపం దాల్చనైయుందో వినాలా? క్రీస్తునందున్న తన

సహోదర – సహోదరీలు తమ ప్రాణాలను ఏ విధంగా కోల్పోబోతున్నారో వినాలా? లేదు. ఆ విషయాలను గూర్చి తనకు అంతకు ముందు ఏమి తెలియలేదో అది అతడు ఊహించవచ్చు. తమకు ముందుగా ఉన్న భయంకరమైన దినాలను ఎదుర్కొనడానికి ప్రభువు సహాయం చేస్తాడనే సంగతిని వారు వినవలసియుంది. “నేను మొదటివాడను కడపటివాడను జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను. మరియు మరణముయొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి” అనే సందేశాన్ని యోహానును – యితర క్రైస్తవులును – వినవలసియుంది (18 వ.).

రోమీయుల బలాధిక్యముచేత తల్లడిల్లచేయబడినవారికి, “నేను మొదటివాడను కడపటివాడను,[9] జీవించువాడను”[10] అని ప్రభువైన యేసు తెలిపాడు (18ఎ వ.). క్రీస్తు యొక్క దైవిక స్వభావం గుర్తు చేయడానికి ఆ మాటలు పని చేస్తాయి. అయితే అవి వాటికంటె ఎక్కువైనదానినే చేశాయి. రోమా సామ్రాజ్యానికి ముందే ఆయన ఉనికి కలిగియున్నట్టును, రోమా ప్రభుత్వం గతించిపోయిన తరువాతను ఆయన ఉనికి కలిగినవారై ఉండబోతారని కూడ ఆ మాటలు తెలిపాయి![11] W. A. Crisswell యిలా వ్రాశాడు,

> భూరాజులందరును నేలమంటిలో నిదురించి, వారి అధికారము గతించిపోయినప్పుడు, ఉదయ కాలపు పొగమంచును సూర్యుడు పారద్రోలునట్లు నిలిచియున్న జ్ఞాపక చిహ్నాలన్నీ తొలిగించబడినప్పుడు, భూమిలోని ఘనులందరు సమాధిలో నిదురించు నప్పుడు, ఆయన జీవించి, నిలిచియుండి నిరంతరము ఏలుబడి చేస్తాడు.[12]

క్రీస్తుతో పోల్చితే, రోమా సామ్రాజ్యము “కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటిదే” (యాకోబు 4:14బి).

హతసాక్షులుగా ఉండబోయేవారికి “నేను మృతుడనైతిని గాని యిదిగో యుగ యుగములు సజీవుడనైయున్నాను. మరియు మరణముయొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి” అని ప్రభువు తెలిపారు (18బి వ.). “అయితిని” అనే మాట యొక్క ప్రాముఖ్యతను పోగొట్టుకొనవద్దు. ఆయన మృతుడైనది వాస్తవం, ఆయన యికను మృతుడు కారు. దానికి మారుగా ఆయన యుగయుగములకు సజీవుడైయున్నాడు! ఆయన మృతుల లోకాన్ని తన స్వాధీనంలో ఉంచుకున్నాడు ఎందుకంటె మరణము యొక్కయు, పాతాళ లోకము యొక్కయు తాళపుచెవులు ఆయన స్వాధీనంలో ఉన్నాయి. మరణము, పాతాళ లోకం కలిసిపోతాయి (6:8; 20:13, 14లను గమనించు); ఒక వ్యక్తి యొక్క శరీరం మృతిపొందినప్పుడు, అతని ఆత్మ అదృశ్య లోకం లోనికి వెళ్లుతుంది.[13] తమ విశ్వాసము నిమిత్తము చనిపోయినవారి ఆత్మలను ఆయన విడిపిస్తాడని నొక్కి చెప్పడానికి “మరణముయొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపు చెవులు” ఆయన స్వాధీనంలో ఉన్నట్టు తెలుపబడింది.[14] మరణము వారిని నశింప చేయలేదు, పాతాళము వారిని బంధించలేదు!

సంకటములో ఉన్న క్రైస్తవులకు ప్రభువు పలికిన ఆదరణ వాక్కులు నేడును అవసరమై

యున్నాయి. లోకంలో ఉన్న దుష్టత్వాన్ని గూర్చి మనలో ఎక్కువమంది వినవసరం లేదు. పరిస్థితులు చెడ్డవిగా మారుతున్న సంగతులు మనలో ఎక్కువ మందికి అవసరం లేదు. మన కన్నులు తెరచి చూడడంవలన వీటిని మనం నేర్చుకోవచ్చు. మనం వినవలసిందేమంటే, సమస్తం చక్కబడతాయని, జీవితాన్ని దేవుడు అర్థవంతం చేస్తాడని మనం వినవలసియుంది.

"మొదటివాడను కడపటివాడను జీవించువాడను" అని యేసు చెప్పినది మనం వినవలసియుంటుంది (18ఎ వ.). మన చుట్టు ఆవరించిన తికమక తాత్కాలికమైనదని, క్రీస్తువారి సహాయంతో, మనం మరణమందు సజీవులమైయుంటామని ఎరుగవలసి యుంది. Jim McGuiggan యిలా అన్నాడు: "ఆయన నడువని ఏ త్రోవలోను మనం నడిచేది లేదు. ఆయన ఎదుర్కొనని ఏ భయమును మనం ఎదుర్కొనేది లేదు. తాను యింతకు ముందుగా కొట్టని ఏ శత్రువుతో మనం పోరాడము!"[15]

చివరిగా, "కడపటి శత్రువును" మనం ఎదుర్కొన్నప్పుడు (1 కొరింథీ. 15:26), మరణ దండము తన వికారపు తలను పైకెత్తినప్పుడు, ప్రభువు మాటలను మనం వినాలి: "మృతుడనైతిని గాని యిదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను" (18బి వ.). Burton Coffman సమాధి కార్యక్రమములో మాట్లాడేటప్పుడు, సమాధి వద్ద ప్రకటన 1:17, 18 చదవడం వాడుక:[16]

> నేనాయనను చూడగానే చచ్చినవానివలె ఆయన పాదములయొద్ద పడితిని. ఆయన తన కుడిచేతిని నామీద ఉంచి నాతో ఇట్లనెను – భయపడకుము; నేను మొదటివాడను కడపటివాడను జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను. మరియు మరణముయొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి.

మనం ఏమి వినవలసియుందో ప్రభువునకు తెలుసు!

## మనం ఏమి ఎరగాలో ప్రభువుకు తెలుసు (1:19)

యోహాను ప్రకటనను దాఖలు చేయాలనే ఆదేశాన్ని క్రీస్తు తిరిగి చెప్పారు: "కాగా నీవు చూచినవాటిని, ఉన్నవాటిని, వీటివెంట కలుగబోవువాటిని ... వ్రాయుము" (19 వ.).

ఈ వచనం ప్రకటన గ్రంథానికి అవుట్‌లైన్‌గా ఉంటుందని అనేకమంది వ్యాఖ్యాన కర్తలు ఒప్పింపబడ్డారు: (1) "నీవు చూచినవాటిని" 1వ అధ్యాయంలో యోహాను చూచిన దర్శనమును యిది సూచిస్తుంది; (2) "ఉన్నవాటిని" సంఘాలను గూర్చి తెలిపే 2, 3 అధ్యాయాలు; (3) "వీటివెంట కలుగబోవువాటిని" 4నుండి 20వ అధ్యాయంవరకు జరిగే సంగతులను[17] ఈ వచనం గ్రంథానికి అవుట్‌లైన్ కావచ్చు గాని, యిదే అవుట్ లైనైతే, దీనికి అనేకమైన మినహాయింపులున్నాయి. ఉదాహరణకు, 4, 5 అధ్యాయాలలోని సింహాసనపు దృశ్యము ఉండినది, ఉండబోవుదానిలో భాగమునైయుంది. దీనికి తోడు, 12వ అధ్యాయంలోని క్రీస్తు జననం ఎప్పుడో జరిగిన కార్యమైయుంది, భవిష్యత్తులో జరుగబోయే కార్యము కాదు.

ఈ వచనాన్ని చూచి నేను చెప్పదలచుకున్నదేమంటే – కేవలం ఉన్నవాటిని చూస్తూ "వాస్తవిక స్థితిని" మనం చెప్పలేం; "వీటివెంట కలుగబోవువాటిని కూడ మనం చూడవలసి ఉంది." ప్రకటన సమాచారం అదే. ప్రస్తుతం మన పరిస్థితి ఎంత ఘోరంగా ఉన్నట్టు కన్పించినా, మేలైన భవిష్యత్తు మన కొరకు వేచియుంది. యోహాను యొక్క పాఠకులు ఈ విషయాన్ని తెలిసికొనవలసినవారై యున్నారు, మనం కూడ దాన్ని ఎరగాలి. "భవిష్యత్తును గూర్చిన అభయం నీకున్నప్పుడు, ప్రస్తుత కాలంలో నీకు స్థిరత్వముంటుంది."[18]

"కాగా ... వ్రాయుము" అనే మాటలను గమనించు (19ఎ వ.). "నీవు చూచుచున్నది పుస్తకములో వ్రాయుమని" ముందు యోహానుకు చెప్పబడింది (1:11ఎ). ఏ తరములోనైనా తన శిష్యులు వాటిని చదివి ఆనందించునట్లు స్థిరముగా ఉండులాగున ప్రోత్సాహకరమైన ఈ మాటలను ప్రభువు దాఖలు చేయించారు. G. K. Chesterton యిలా అన్నాడు, "పరలోకము యొక్క సీరియస్ బిజినెస్ ఆనందం."[19] మనం ఏమి ఎరుగవలసిందో అది ప్రభువు ఎరుగును గనుక దేవునికి స్తోత్రం – మరియు ఆయన దానిని ప్రకటనయను గ్రంథమందు భద్రపరచారు.

## అణకువగా మనలను ఉంచడం ఎలాగో ప్రభువుకు తెలుసు (1:20)

మొదటి దర్శనాన్ని మనం దాదాపుగా ముగించినట్టే. ఒక వచనం మిగిలియుంది. వివరణ ప్రభువుచే యివ్వబడింది: "అనగా నా కుడిచేతిలో నీవు చూచిన యేడు నక్షత్రములను గూర్చిన మర్మమును, ఆ యేడు సువర్ణ దీపస్తంభముల సంగతియు వ్రాయుము. ఆ యేడు నక్షత్రములు ఏడు సంఘములకు దూతలు, ఆ యేడు దీప స్తంభములు ఏడు సంఘములు" (20 వ.). ఈ వచనాన్ని మన గత పాఠంలో చూచాం, అయితే యింకా కొన్ని ఆలోచనలను చేర్చగోరతాను.

"మర్మము" అని తర్జుమా చేయబడింది, "తెలిసికొనలేనిది" లేక "మర్మమైనది" అనే అర్థం కాదు. గతంలో తెలియబడనిది యిప్పుడు బయలుపరచబడిందనే భావనతో యిది క్రొత్త నిబంధన అంతట సూచింపబడింది. (కొన్ని ఉదాహరణల కొరకు, మార్కు 4:11; రోమా 16:25; 1 కొరింథీ. 15:51; ఎఫెసీ. 3:3, 4.) Homer Hailey యిలా అన్నాడు:

> మనుష్యులు గ్రహింపలేనిదనే భావన ఈ మాటలో గుప్తమైయుండలేదు. అపొస్తలులు మరియు ప్రవక్తల ద్వారా పరిశుద్ధాత్మచే దాని అర్థం బయలుపరచినప్పుడు మాత్రమే అది గ్రహింపబడుతుందని అది సూచిస్తుంది. మరోవిధంగా వారు తెలిసికొనలేని దానిని యోహానును అతని పాఠకులును గ్రహించుకోగలిగేలా ప్రారంభింపబడ బోతుంది.[20]

ప్రకటన గ్రంథాన్ని మనం పఠిస్తుండగా 20వ వచనం మనలను మన స్థానంలో నిలుపుతుంది. గత పాఠంలో, "ఏడు నక్షత్రములు ఏడు సంఘములకు దూతలు" ప్రభువువారి వివరణతో నేను పెనుగులాడాను. ఈ ఏడుగురు "దూతలు" ఎవరో లేక

ఏవో నిశ్చయంగా మనం ఎరుగలేము అనే తీర్మానాన్ని తెలిపాను. జీవిత కాలమంతా నీవు ప్రకటన గ్రంథాన్ని చదివినట్టయితే, నీ జీవితపు అంతంలో నీకు యింకా ప్రశ్నలు మిగిలి ఉంటాయి. మనం ఎంతటి వివేకులమైనా, మనం ఆయన అంతటి వివేకులం కాలేమని మనం తెలిసికోవాలనే సత్యాన్ని దేవుడు మనలను ఎరుగగోరుతున్నాడు. యెషయా 55:9లోని దేవుని మాటలను ప్రకటన పరిపూర్ణంగా ఉదహరిస్తుంది: “ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తంలపుల కంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.”

మనం నేర్చుకొనునట్లుగా దేవుడు ప్రకటనయందు ఏమి ఉంచాడో దాన్ని పరిశీలనగా పఠించే ప్రయాసనైనా నేను నిరాశపరచ ప్రయత్నించడం లేదు. “దేవుడు అహంకారులను ఎదిరిస్తాడని” చెప్తున్నా (యాకోబు 4:6) మరియు ప్రకటనలోని కొన్ని భాగాలు అందుకే పెట్టబడ్డవేమోననిపిస్తుంది. మనలను మనం ఎరిగేదానికంటె ప్రభువు మనలను బాగుగా ఎరుగును!

## ముగింపు

యోహాను కండ్లలోనుండి మహిమపరచబడిన ప్రభువువారి దర్శనం కొంచెం కొంచెంగా కాంతిహీనమైనప్పుడు, బాహ్యంగా ప్రతిదీ ఒకే రకంగా ఉంది. డొమిషియన్ సింహాసనం మీద ఆసీనుడైయున్నాడు, వృద్ధుడైన అపొస్తలుడు యింకను పత్మాసు ద్వీపంలోనే ఉన్నాడు, క్రైస్తవులు యింకను చంపబడుతునే యున్నారు – అయితే ప్రభువు పలికారు! యోహాను హృదయంలో ఏమి మార్పు జరిగియుంటుందో! తప్పకుండా, అతని ఆశా జ్యోతి వెలిగింపబడింది, అతని ఆనందం సరిక్రొత్తదిగా చేయబడింది, భవిష్యత్తు వెలుగుమయంగా గోచరించింది! ప్రకటన గ్రంథం అణగద్రొక్కబడినవారికి, జీవితంలో మునిగిపోయినట్టున్నవారికి, నిరీక్షణను కోల్పోయినవారికి వ్రాయబడింది. “శ్రేష్ఠమైన రేపుంది, ఈ ఆలోచనను అనుసరించు, దేవునికి సన్నిహితంగా ఉండు!” ఈ గ్రంథం నీ కొరకు వ్రాయబడింది.[21]

---

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ పాఠము, ముందు పాఠము కలుపవచ్చు – “యోహాను ఏమి ఎరుగును” మరియు “యేసు ఎరిగినదేమి.”

---

సూచనలు

[1]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 104. [2]W. E. Vine, *The Expanded Vine's Expository Dictionary of New Testament Words*, ed. John R. Kohlenberger III with James A. Swanson (Minneapolis, Minn.: Bethany House Publishers,

1984), 628. [3]క్రియావాచకం ప్రస్తుత కాలంలో ఉంది, కొనసాగించే కార్యాన్ని సూచిస్తుంది. [4]ఈ క్రొత్త నిబంధన ఉదాహరణలతోపాటు, భయపడవద్దని దేవుడు సూచించిన అనేక పాత నిబంధన ఉదాహరణలున్నాయి. [5]"Fatal Overreaction," *Time* (14 August 1989): 33. [6]Frank E. Graeff, "Does Jesus Care?" *Songs of Faith and Praise,* ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishers, 1994). [7]యేసు యోహానును అతని పాదములమీద నిలిచేవరకు లేవనెత్తి ఉండవచ్చు. [8]ఆ మాటల్లో కొన్నింటిని ఈ పాఠంలో తరువాత ప్రస్తావించుదాం. [9]"మొదటివాడను కడపటివాడను" అంటే, ప్రాథమికంగా "అల్ఫాయు ఓమెగయు" అనే కావచ్చు (1:8; 22:13ను చూడు). అటు తండ్రి యిటు కుమారుడు ఎలా "మొదటివారు కడపటివారైయుంటారు"? ఇది సాధ్యమే ఎందుకంటే వారు పరిపూర్ణంగా ఏకమైయున్నారు (యోహాను 10:30). [10]"జీవించువాడను" అనేది దేవత్వపు బిరుదైయుంది (యెహోషువ 3:10; కీర్తన. 42:2; 84:2; హోషేయ 1:10).

[11]యెషయాలో, "మొదటివాడు కడపటివాడు" అనే భావన దేవుడు తన శత్రువులను తోలివేసి, తన ప్రజలను విమోచించడానికి సూచనగా ఉంది (యెషయా 41:4; 44:6; 48:12). [12]W. A. Crisswell, *Expository Sermons on Revelation,* vol. 1 (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1962), 159. [13]20:13 చూడు. "పాతాళము" అనే మాటకు అక్షరార్థం "అదృశ్యము" – అది "అదృశ్య లోకాన్ని" సూచిస్తుంది. దిగంబర ఆత్మలు ఉండే చోటు. ఆయన మరణించిన తరువాత ప్రభువైన యేసు అదృశ్య లోకంలోనికి వెళ్లారు (అపొ. 2:31). అదృశ్య లోకం యొక్క వివరణ లూకా 16:19–31లో కన్పిస్తుంది. ప్రకటన 1:18లో "పాతాళము" అనేదానికి బదులు "నరకము" అని KJVలో ఉంది. *gehenna*ను కూడ KJV "నరకమనే" తర్జుమా చేసింది. పాతాళము దుష్టులకు నిత్య నివాసం కాదు. [14]అవిశ్వాసులైనవారిని మరణానికి పాతాళ లోకానికి పంపే అధికారం తనకు ఉన్నదని కూడ ప్రభువు తెలిపారు (ప్రకటన తరువాత భాగంలో చూస్తాం) – అయితే ఈ లేఖన భాగంలో, క్రైస్తవులకు జరిగే ఉపకారపు దృష్టిలో చెప్పబడింది. [15]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 39. [16]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 34. ఈలాటి సందర్భానికి "మరణం, సమాధి" అనే మార్పును Phillips translationనుండి చేశాడు (*The New Testament in Modern English,* ed. J. B. Phillips [New York: The Macmillan Co., 1958]). [17]మూడు మెట్ల విభజన కాక రెండు మెట్ల విభజనను గూర్చి 19వ వచనం మాట్లాడవచ్చు. "ఈ సంగతులన్నియు చూచిన తరువాత (1) ఉన్నవాటిని (2) రాబోవువాటిని రాసియుంచు." [18]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 571. [19]Quoted in Earl F. Palmer, *1, 2, 3 John & Revelation,* The Communicator's Commentary Series, vol. 12 (Dallas: Word Publishing, 1982), 123. [20]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 115.

[21]ఈ పాఠం ప్రసంగంగా వినియోగించినట్టయితే, ప్రకటనలోని వాగ్దానాలు ప్రభువు వారితో సరియైన సంబంధాలు కలిగియున్నవారికి మాత్రమే చెందుతాయని శ్రోతలు జ్ఞాపకం చేయబడవలసియుంటారు. కొందరు బాప్తిస్మం పొందనివారున్నట్టయితే, అలా చేయడానికి వారిని ప్రేరేపించు (మార్కు 16:16). వారు క్రైస్తవులైయుండి, నమ్మకంగా ఉండనట్టయితే, పునరుద్ధరింపబడడానికి ప్రోత్సహించు (యాకోబు 5:16).

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. బైబిలులో "ఎరుగుట" అనేది *బాంధవ్యాన్ని* సూచించిందా? మనుష్యునికిని అతని భార్యకును మధ్యగల సంబంధానికి యిది ఉదాహరణగా ఉంటుందా? (ఆది. 4:1 చూడు; KJV.)
2. "భయపడకుము" అని ప్రభువు పలికిన కొందరిని పేర్కొనుము. నీవు ఎప్పుడైనా భయపడ్డావా? నేడు మనుష్యులు దేనికి ఎక్కువగా భయపడతారు?
3. భయానికి విరుగుడు ఏది?
4. బైబిలులో "ఆదరణకు" నీ ప్రియమైన మాట ఏది?
5. ఒకరినొకరు ఆదరించుకునే కొన్ని మార్గాలను పేర్కొనుము.
6. లోకములో ఉండే బాధ అంతటిని వినడం కంటె బాధను గూర్చి దేవుడు ఏమి చేయగలడు లేక చేస్తాడు అనేదాన్ని వినడం ప్రాముఖ్యమనే ప్రతిపాదనతో నీవు ఏకీభవిస్తావా?
7. "పాతాళమంటే" ఏమి?
8. "మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు" అనే ప్రయోగానికి అర్థమేమి?
9. అంతంలో అంతా బాగుంటుందనే సందేశం నీకు అవసరమా?